## ప్రజల సహకారం అవసరం

- సీసీ కెమెరాలు ఏర్పాటుకు సురక్ష ప్రతినిధులు రూ.3లక్షల విరాళం
- పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రజల నుండి తగిన సహకారం కావాలి అని స్థానిక ఎస్ఐ అర్జును కోరడంతో మండలానికి చెందిన సురక్ష ప్రతినిధులు 3 లక్షల రూపాయలను విరాళంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు మిగతా 2లో...

18వ వసంతంలోకి... నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 19 ఫిబ్రవరి 2025
పేజీలు 8

# పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించాలి
### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని రైతులు అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఘంటసాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం సయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కిసాన్ మేళాకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంకేతిక పరిశోధనలు రైతులకు చేరువ కావాలన్నారు. ముఖ్యంగా విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లలో నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు రైతులు అవగాహన కల్పించుకొని అధిక దిగుబడులు సాధించుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని రైతులు సాగులో వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ రైతులను ఉద్దేశించి అన్నారు. కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను 2 వేల మందికి పైగా రైతులు సందర్శించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, వ్యవసాయ పనిముట్లపై అవగాహన కల్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఆర్.శారద జయలక్ష్మి దేవి, విస్తరణ సంచాలకులు డా. జి. శివ నారాయణ, పరిశోధనా సంచాలకులు పీ.వీ సత్యనారాయణ, వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త వి సత్యప్రియ లలిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్. పద్మావతి, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు



#### వైసీపీని భూస్థాపితం చేయడానికి
## ప్రజలు సిద్ధంగా ఉన్నారు
### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఏప్రిల్ 23, 2018న బ్రహ్మలింగయ్య చెరువు గట్టు మట్టి 1500 ఎకరాలు అమ్మారని వంశీని మట్టికాసురుడు, బకాసురుడు, రౌడీ అని విమర్శించిన జగన్ రెడ్డి, ఇప్పుడు అదే వంశీని మహాత్ముడిలా చూస్తున్నారా? అని ప్రశ్నించారు. ఫేక్ భూపట్టాల కేసులో అప్పటి ఎంఆర్వో పేరును జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే తొలగించలేదా? అదే ఎంఆర్వోను గన్నవరం ప్రధానమైన మండలంలో కొన్ని సంవత్సరాలపాటు కొనసాగించలేదా? అని నిలదీశారు. బూతులు తిట్టే వారికి మంత్రి పదవులు ఇచ్చి జగన్ రెడ్డి ప్రోత్సహించలేదా? తెలుగు భాషపై దాడి చేసి ప్రజల తిరస్కరణకు గురై జగన్ 11 సీట్లకు పరిమితం కాలేదా? తన ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన అరాచకాలపై ముఖ్యమంత్రి హోదాలో జగన్ ఒక్కసారి అయినా స్పందించారా? అని దుయ్యబట్టారు. మిగతా 2లో...

## పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలి

### కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



వివరాలు 2లో...



#### సుందరీకరణకు
## కృషి చేయాలి
### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని ప్రతి డివిజన్ లో తడి పొడి చెత్తను తప్పనిసరిగా వేరు వేరుగా సేకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఆయన నగరంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. నగరంలో తడి పొడి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతోంది, ఎక్కడ సక్రమంగా, అదేవిధంగా ఎక్కడ నిర్లక్ష్యంగా సాగుతోందని ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నగర సుందరీకరణకు కృషి చేయాలని సూచించారు. టీ కొట్టులు, ఇతర షాపులు వద్ద చెత్త బుట్టలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతు బజార్ వద్ద ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.తడి పొడి చెత్త సేకరణపై నగరంలోని ప్రతి కుటుంబానికి అవగాహన మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)



## ప్రజల సహకారం అవసరం

తమ వంతుగా సహకారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తెలంగాణ బోర్డర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు, అక్రమ రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలు నివారణకు సీసీ కెమెరాలు అవసరం ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలువురిని సహాయం కోరడంతో సురక్ష ప్రతినిధులు తమ వంతుగా సహాయాన్ని అందించి తమకు సహకరించినందుకు వారిని అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా మండలంలో జరుగు లా అండ్ ఆర్డర్ అమలు చేసేందుకు ప్రజల సహకారం ఉన్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ విధంగా మండల ప్రజల సహకారంతో పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అలాగే ప్రజలకు మెరుగైన సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ మీ ప్రాంతంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు గురించి పోలీసులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

### వైసీపీని భూస్థాపితం చేయడానికి

## ప్రజలు సిద్ధంగా ఉన్నారు



చంద్రబాబు వద్ద నుంచి బి-ఫామ్ తీసుకుని ఎదిగిన వంశీ, కొడాలి నాని లాంటి వారిని చూసి బాబు భయపడరు. వృత్తి ధర్మం నిర్వహిస్తున్న పోలీసులను బెదిరించడం జగన్ రెడ్డికి సమంజసమా? అంటూ ఆయన నిలదీశారు.పార్టీ మారారని కాసరనేని రంగబాబుపై దాడి చేసి ఆయన కాళు విరగొట్టారు. మాదల శ్రీనివాసరావు షాపులు నేలమట్టం చేయించారు. ఇలాంటి అరాచకాలపై జగన్ ఒక్కరోజైనా స్పందించారా? అని గుర్తు చేశారు. సీట్లు ఎక్కువ వస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్ రెడ్డి 2029 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని సవాల్ విసిరారు. జగన్మోహన్ రెడ్డి విధానాలు ప్రజలకు నచ్చకనే వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయని వ్యాఖ్యానించారు. జగన్ తన తీరు మార్చుకోకుంటే ప్రజలు వైసీపీని భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, మంచి చెడు గుర్తించి మాట్లాడితే జగన్ రెడ్డి మంచిదేనని హితవు పలికారు.

### సుందరీకరణకు కృషి చేయాలి



కల్పించాలన్నారు. తరచుగా చెత్త వేసే ప్రదేశాలు (గార్బేజ్ స్పాట్స్) గుర్తించి అక్కడ మరల చెత్త వేయకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నగర పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు,



గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రమేష్, మార్కెటింగ్ శాఖ ఏడి ఎల్ నిత్యానందం, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పారిశుధ్య నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణ ఖచితంగా జరగాలని, ఎక్కడ వ్యర్థాలు ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఆంధ్రప్రభ కాలనీ, ప్రకాష్ నగర్, ఎల్బీఎస్ నగర్, ఉడా కాలనీ, కరకట్ట రోడ్, కండ్రిక, నూజివీడు రోడ్డు, వాంబే కాలనీ, తదితర ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డుపై ఎటువంటి వ్యర్థాలు ఉండరాదని, ఇంటింటి వ్యర్థల సేకరణ కచ్చితంగా జరగాలని, పుష్ కార్ట్ లలో కచ్చితంగా నాలుగు చెత్తబుట్టలను ఉంచాలని, తడి చెత్తను పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసివేయాలని, అధికారులను ఆదేశించారు. ప్రకాష్ నగర్, ఎల్బీఎస్ నగర్, ఉడా కాలనీ, పరిసర ప్రాంతాలన్నీ శానిటరీ ఇన్స్పెక్టర్ గోపిరాజు ద్విచక్ర వాహనంపై ఎక్కి పారిశుద్ధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వ్యర్థాలను రోడ్డుపైన నిలువ ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, కాలువలో పూడికలను ఎప్పటికప్పు డు తీస్తూ నీటి ప్రవాహంలో ఎటువంటి ఆటకం లేకుండా చూసుకోవాలని, నీటి ప్రవాహాన్ని ఆగినప్పుడు దోమలు ఉత్పత్తి అవుతాయని, దోమలను నియంత్రించటానికి కాలువలలో పూడికలను తీయటమే కాకుండా మలేరియా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతిరోజు ఫాగింగ్, యంఎల్ ఆయిల్ స్ప్రే చేస్తూ, ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్యం పాలవకుండా చూసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తాసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని పాతఎడ్లంక గ్రామంలో శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి వార్షిక మహాశివరాత్రి ఉత్సవం ఈనెల 26వ తేదీ బుధవారం నిర్వహిస్తున్న సందర్భంగా పలు శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దైవదర్శనం చేసుకునేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు ముఖ్యముగా కృష్ణా నదిలో భక్తులు స్నానం ఆచరించేటప్పుడు భక్తులకు భద్రతా ఏర్పాట్లు లో భాగంగా గజ ఈతగాల పర్యవేక్షణ ఉండాలని భక్తులకు దర్శనార్థం క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అత్యవసరంగా వైద్య సేవలు నిర్వహించడానికి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సిబ్బంది మందులు సిద్ధం చేసుకోవాలన్నారు రెవెన్యూ పోలీస్ శాఖ కలిసి ఎండోమెంట్ వారితో కలిసి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు పిండ ప్రధానము చేసుకునేందుకు పురేహితులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేయాలి అన్నారు అనంతరం కృష్ణానదిలో చేయవలసిన ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, సిఐ యువకుమార్ తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



### జనసేన నాయకుడి జ్ఞాపకార్థం

## అన్న క్యాంటీన్లో భోజనాలు

**గుడివాడ, మేజర్ న్యూస్:** జనసేన నాయకులు దొండపాడుకు చెందిన కాకి బాల్జి అధ్వర్యంలో కాకి రాంబాబు వర్ధంతి సందర్భంగా మంగళవారం అన్న క్యాంటీన్లో భోజనాలను అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొని భోజనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, మండల అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అక్షరం మార్చి కోట్లు కొట్టేస్తున్న కేటుగాళ్ల

### ఎస్సై గణేష్ కుమార్



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ఈ మెయిల్ లో ఒకే ఒక్క అక్షరం మార్చి కోట్లు కొట్టేస్తున్నారు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ. గణేష్ కుమార్ సూచించారు. కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశాల మేరకు ఈ సందర్భంగా మంగళవారం సైబర్ నేరాలపై ఒక ప్రకటన విడుదల చేశారు.నేరస్తులు చిన్న మార్పులతో నకిలీ ఈ మెయిల్ లను సృష్టిస్తున్నారని,వారు తమకు తెలిసిన వ్యక్తుల మాదిరిగా నటిస్తూ, నకిలీ చెల్లింపు అభ్యర్థనలను పంపుతరని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దొంగిలించబడిన నగదును త్వరగా బ్యాంకు ఖాతా నుండి ఉపసంహరిస్తారని రికవరీ కష్టమవుతుందన్నారు.ఈమెయిల్ అభ్యర్థనలను ధ్రువీకరించాలని, చెల్లింపులకు ముందు వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయాలని, 2 ఫ్యాక్టర్ వెరిఫికేషన్ తో స్ట్రాంగ్ పాస్వర్డ్ లను పెట్టాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరానికి గురి అయిన వెంటనే డయల్ 1930 కు కాల్ చేయాలన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఓపెన్ స్కూల్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని ఏ వన్ కోఆర్డినేటర్ సెంటర్ నిర్వాహకుల అవకతవకలను అరికట్టాలని కోరుతూ బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె హరీష్ కుమార్ మంగళవారం నాడు స్థానిక డిస్టిక్ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకటప్పయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా హరీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో రానున్న రోజుల్లో జరగనున్న ఓపెన్ స్కూల్ ఓపెన్ టెన్త్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని బీసీ ఎస్ఎఫ్ కోరుతుందన్నారు. ఇప్పటికే ఓపెన్ స్కూల్స్ ఏ వన్ కోఆర్డినేటర్ గా నిర్వహిస్తున్న పలు సంస్థలు విద్యార్థుల దగ్గర భారీ మొత్తంలో సొమ్మును కాజేస్తున్నారని మా దృష్టికి వచ్చి ఉన్నది. ఈ విషయమై జిల్లా కోఆర్డినేటర్ వెంకటప్పయ్యను కలిసి విషయాన్ని వివరించడం జరిగింది అన్నారు. అడ్మిషన్ ఫీజు కింద రెండు వేల రూపాయలు, రిజిస్ట్రేషన్ ఫీజు కింద రెండు వేల రూపాయలు. ఎగ్జామ్ మేనేజ్మెంట్ ఫీజు కింద ఐదు వేల రూపాయలు, ఇన్విజిలేటర్ మేనేజ్మెంట్ పీజు కింద వెయ్యి రూపాయలు, ఇలా అనేక రకాలుగా ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ తీసుకున్నటువంటి విద్యార్థుల దగ్గర వేల రూపాయలు దోచేస్తున్నటువంటి ఈ యొక్క ఓపెన్ స్కూల్ సంస్థలపై సమగ్ర విచారణ జరిపి ఆయా సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. నిర్వాహకులు విద్యార్థులకు చెప్పేటువంటి మాటలు ఎలా ఉన్నాయంటే మీరు డబ్బులు ఇవ్వండి చాలు మీకు టెన్త్ సర్టిఫికెట్ ఇచ్చే బాధ్యత మాది అని చెప్పి విద్యార్థుల జేబులను ఖాళీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ ఎస్ ఎఫ్ నాయకులు నవీన్, శ్రీనివాసరావు, నాని తదితరులు పాల్గొన్నారు.

# తోటి కోడలు ఓడింది.. న్యాయం గెలిచింది

**విజయవాడ మేజర్ న్యూస్ :** నా తోటి కోడలు నాపై, నా భర్త పై దొంగతనం కేసు తప్పుడు కేసులు బనాయించి మా కుటుంబాన్ని సంఘంలో తీవ్రంగా పరువు నష్టం చేసినందుకుగాను నేడు కోర్టు తమపై కేసులు పూర్తిగా అవాస్తవాలని కక్షపూరిత కేసులు పెట్టిన వారిని తగిన శిక్ష వేయాలని తీర్పు ఇచ్చినందుకు తమకు తగిన న్యాయం జరిగిందని శ్రీలత మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ వన్ టౌన్ వించిపేట డోర్ నెంబర్ 8-27-52 ఆబోతుల వారి వీధి లో నివాసం ఉంటున్న సుతారి శ్రీలత భర్త రవి బాబు పత్రికా ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. విజయవాడ వన్ టౌన్ గొల్ల పాలెం గట్టు ప్రాంతంలో డోర్ నెంబర్ 7-4-53లో నివాసముంటున్న సుతారి రఘుబాబు విజయవాడ హెల్ప్ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ విభాగంలో సాయిబాబా క్యాట్ రింగ్ పేరుతో ఫుడ్ కాంట్రాక్టు తో ఫుడ్ సప్లై చేస్తుంటాడు. ఇతని భార్య సుతారి వాణి ఆ ప్రాంతంలోనే ఉన్న సాయిబాబా గుడి నిర్వాహకులకు రెండవ కుమార్తె అయితే తన భర్త సుతారి రవిబాబు వనటౌన్ రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఫుడ్ స్టాల్ నిర్వహిస్తుంటాడు. అయితే మేము వాళ్ళ ఇంట్లో బంగారం దొంగతనం చేశామని మాపై అపవాదు మోపి మాపై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టి పెద్ద పత్రికల్లోనూ మాపైఅసత్య ప్రచారాలు చేసి ఆ పత్రిక కాపిలను ఆమె భర్త రఘుబాబు చూపించి మా చుట్టూ ఉన్న మిత్రులకు వ్యాపార సంబంధ కస్టమర్లకు మాబంధువుల ఇళ్ళలకు వెళ్లి మరి మా పూర్తి కుటుంబ సభ్యుల పేరులను, తాము చేసే ఉద్యోగాల వివరాలు చెబుతూ కావాలనే తమ పరువు తీసేలా ప్రచారం చేశారని తెలిపారు. తాము ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో న్యాయం కోసం 2020 సంవత్సరంలో అప్పటి వైసిపి ప్రభుత్వం లోని దిశకు వెళ్ళామనీ తిరిగి వారు మేము వాళ్ళ పిల్లల్ని బ్లేడ్ బ్యాచ్ తో కిడ్నాప్ చేస్తామని బెదిరించామని ఇంకొక కేసు తమపైన వేశారని పేర్కొన్నారు.

అప్పట్లో కోవిడ్ పాండమిక్ ఉండం వలన మూడు సంవత్సరాలు ఆన్లైన్ విచారణ లు జరిగినవి. తమ కేసును ప్రముఖ న్యాయవాది గోల్డ్ మెడలిస్ట్ మటుకుమల్లి వసంత తీసుకొని మాగురించి మా చుట్టూ ప్రక్కల పూర్తి వివరాలు సేకరించి సిఎంఎస్ కోర్టు ద్వారా మా వాదనలు వినిపించడం వలన పలు వాయిదాల తర్వాత ఈ సంవత్సరం 2025 ఫిబ్రవరి 14న న్యాయస్థానం తమ తప్పు ఏమీ లేదంటూ తమపై తప్పుడు ప్రచారం చేసిన వారిని తప్పుడు కేసులు బనాయించిన వారిని పూర్తిగా శిక్షార్హులని తీర్పు ( 3537/2020 సిసి) ఇవ్వడం జరిగిందని తెలిపారు. తీర్పు వలన మాకు తగిన న్యాయం జరిగిందని సంతోషిస్తున్నామని మా కేసును గెలిచెలా వాదించినందుకు లాయర్ వసంతకు, న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అదేవిధంగా మాకు జరిగిన అన్యాయానికి సుతారి వాణికు తగిన శిక్ష వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిపారు.



## కామ్రేడ్ నీరుకొండ నరసింహారావుకు ఘన నివాళి

**నందిగామ:, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు మృతి ఎస్టియు అభివృద్ధికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు సోమవారం అకాల మరణం చెందిన ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు మృతదేహాన్ని వారు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు లేని లోటు ఎస్టియు కి తీరని లోటని అన్నారు ఎస్టియు అభివృద్ధిలో వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు కామ్రేడ్ నీరుకొండకు ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఏ ఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, కాకతీయ విద్యా సంస్థల అధినేత కాపు రవీంద్ర, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు ఎస్టియు నూతన కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్ 8వ ఎడిషన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ సహజ ఆవాసాలు, స్వదేశీ జాతులను రక్షించేందుకు కట్టుబడిన లాభాపేక్ష లేని సంస్థ హాబిటాట్స్ ట్రస్ట్, ది హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్స్ తన 8వ ఎడిషన్‌ను ప్రారంభించామని ప్రకటించింది. ఈ ఎడిషన్ ముఖ్యాంశం ది హాబిటాట్స్ ట్రస్ట్ రీసెర్చ్ గ్రాంట్‌ను పరిచయం చేస్తుండగా, ఇది పర్యావరణ పరిరక్షణ, సామాజిక, సాంకేతిక అంశాలపై ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. దరఖాస్తులు ఈనెల 15 నుంచి మార్చి 17 వరకు పంపించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఫైనల్స్‌కు చేరుకున్న వారి వివరాలను అక్టోబర్ 2025లో ప్రకటిస్తారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు సంబంధిత వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పరిరక్షణ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చేందుకు, ఈ ఏడాది చరిత్రలో అతిపెద్ద ఫండింగ్ సైకిల్ రూ. 3.5కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు ది హాబిటాట్స్ ట్రస్ట్ అధిపతి రుషికేష్ చవాన్ తెలిపారు

# వంశీ కేసులో తొవ్వినకొద్దీ ఆర్థిక మూలాలు

## మహిళలతో ఆర్థిక సంబంధాలు



**గన్నవరం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కేసులో తొవ్వినకొద్దీ ఆర్థిక మూలాలు మహిళలతో ఆర్థిక సంబంధాలు బయటపడుతున్నాయి. ఒక ఎయిర్ హోస్టెస్ గా తక్కువ జీతంతో అతి తక్కువ కాలంలోనే ఒక వివాహిత మహిళ కొట్లాది రూపాయలకు ఆస్తిపరురాలుగా మారటం ప్రస్తుతం వంశీ కేసులో కీలకంగా మారింది. అక్రమ సొమ్ముతో వాహనాలు, విలాసం, భవనాలలో రాజభోగం అనుభవిస్తున్న వివాహిత ఎయిర్ హోస్టెస్, ఇంతకీ ఎవరా వివాహిత ఎయిర్ హోస్టెస్? హనుమాన్ జంక్షన్ లో కోట్లకు పడగలెత్తిన ఆ మహిళ ఎవరు? ఇటువంటి ఆసక్తికరమైన విషయాలు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ కేసులో ఒక వివాహిత ఎయిర్ హోస్టెస్ తో ఉన్న ఆర్థిక లావాదేవీలు కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు, పోలీసు దర్యాప్తులో కీలకంగా మారాయి. మాజీ ఎమ్మెల్యే వంశీ ప్రధాన అనుచరుడు రంగా కోసం పోలీసుల గాలింపు లో భాగంగా ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ ద్వారా పోలీసులు కీలకమైన సమాచారం సేకరించారు. వాట్సాప్, చాటింగ్ ఆధారంగా పలువురు వివాహిత మహిళతో ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు. సర్క్యూట్ చాటింగ్ ద్వారా బట్టబయలైన సమాచారంతో, మహిళల పేర్లను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. ఆ మహిళా సొంత గ్రామం పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి, గన్నవరం మండలానికి చెందిన ఒక వ్యక్తిని వివాహం చేసుకొని ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నట్లుగా కీలక ఆధారాలను పోలీసులు సేకరించారు. వివాహిత మహిళ ప్రస్తుతం ఎయిర్ హోస్టెస్ గా పని చేస్తున్నట్టు సమాచారం. సర్క్యూట్ చాటింగ్ ద్వారా, వల్లభనేని వంశీకి, రంగా కి, మహిళకి మధ్యన కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఇటీవల కాలంలోనే పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి, జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో 15 ఎకరాలు విలువైన భూములను కొనుగోలు చేసినట్లుగా, ఏలూరులో మూడు ఎకరాల స్థలంలో పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మాణం చేసినట్లు, కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు ఆ దిశగా దర్యాప్తు సాగిస్తున్నారు. హైదరాబాదులో ఖరీదైన అపార్ట్మెంట్ ఖరీదైన విల్లా ఖరీదైన రెండు కార్లు ఉన్నట్లుగా ఆధారాలు సేకరించిన పోలీసులు. ఇటీవల కాలంలో ఆ ఎయిర్ హోస్టెస్ ద్వారా ఒక చార్టెడ్ ఫ్లైట్ కొనేందుకు కూడా బేరసారాలు సాగించినట్లు పోలీస్ దర్యాప్తులో వెల్లడైంది. మరొక మహిళది హనుమాన్ జంక్షన్ గా గుర్తించారు, బోటిక్ పని నిర్వహించుకుంటుందని, బస్టాండ్ సమీపంలో ఉంటుందని పోలీసులు గుర్తించారు. ఇదే కాకుండా మల్లవల్లి లోని భారీగా జరిగిన 175 ఎకరాల మట్టి కుంభకోణంలో, అంపాపురానికి చెందిన ఒక రాజకీయ నాయకుడు తమ్ముడు తో కలిసి వంశీ భారీ కుంభకోణానికి పాల్పడినట్లుగా పోలీసులు ఆధారాలు సేకరించారు. ఒరిస్సాలో 300ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసినట్లుగా పోలీసులకు ఆధారాలు లభ్యమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి, వ్యవహారాల్లో అత్యంత కీలకంగా వ్యవహరించే రంగా అతనికి అనుగుణంగా ఉన్న బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామనికి చెందిన ఎర్రంశెట్టి రామాంజనేయులు అలియాస్ పొట్టి రాము వల్లభనేని వంశీ, రంగాకి అనుచరుడిని అని చెప్పి చేసిన అక్రమాలు చాలా ఉన్నాయి. పేరు, ప్రసిద్ధి కలిగిన పెద్ద కుటుంబలకి సంబంధించిన మహిళలకు వల వేసి వారిని వ్యభిచార ఉచ్చులో దింపి వారిని లోబర్చుకుని వారిని వంశీ, రంగా, శేషు తదితరులకు పరిచయం చేసి వారికి అత్యంత సన్నిహితం అయినాడని వివరాలు వెల్లువడుతున్నాయి. అంతే కాకుండా పొట్టి రాము చేతిలో మోసపోయిన అమ్మయిల సంఖ్య చాల ఎక్కువగా ఉంది. 2014 రాజకీయాల్లోకి కొత్తగా వచ్చి తర్వాత రంగాకి అనుగుణమై ఉంటూ అక్రమ మైనింగ్, అమ్మాయిలతో వ్యభిచారం హనుమాన్ జంక్షన్ షో ఆఫ్ రాజకీయం సెటిల్మెట్, దందాలు కొంత మంది కుర్రోళ్ళని అడ్డం పెట్టుకుని గంజాయి వ్యాపారం, చేయించి వాళ్లకు మందు, డబ్బు అలవాటు చేసి కిన్ను అనే అతను ద్వారా అమ్మాయిల, వ్యక్తిగత లావాదేవీలు, గొడవలు చేయించటానికి అతడిని పెట్టుకుని నూజివీడు రోడ్డులో ఒక స్థలాన్ని ఆక్రమించి దానిలో ఒక కాంప్లెక్స్ అక్రమంగా కట్టారు, మండల కార్యాలయం వెనకా అక్రమ లేఅవుట్ విజయ డైరీలో వంశీ అండదండలతో కాంట్రాక్టర్ కొన్ని కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. విజయవాడ రోడ్డులో వైసీపీ ఆఫీసులో హోటల్, పోలీస్ స్టేషన్ ప్రక్కన ప్రముఖ అపార్ట్మెంట్ వద్ద ఇద్దరి మహిళలతో బోటిక్, ఇతర వ్యాపారాలు అక్రమ వ్యవహారాలకు అదే అడ్డాగా మార్చుకుని కొంత మంది యువతకి ఉపాధి కల్పించుట అని అమ్మాయిలను లోబర్చుకోవటం చాల మందిని అక్కడికి రప్పించడం తరహాలో అక్రమాలు బయట పడుతున్న నేపథ్యంలో డ్రైవర్ వంశీ సహాయంతో సత్యవర్ధన్ ను ఇక్కడికి తీసుకు వచ్చినట్టు తేలింది. ఇంకా లోతైన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు. వంశీ ఫోన్ దొరికితే వంశీ, రంగా, రామాంజనేయులు లావాదేవీలు బహిరంగమవుతాయని పోలీసులు భావిస్తున్నారు.



## బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**నందిగామ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:** మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గూడపాటి చైతన్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి సరిపడా డబ్బులు లేకపోవడంతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా రిఫరెన్స్ లెటర్ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 4,62,983 (4 లక్షల 62 వేల 983 రూపాయల) ఎల్వోసి ను బాధితు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అందజేశారు ఈ కార్యక్రమంలో కోరంపల్లి నాగేశ్వరరావు, గాడిపర్తి శ్రీనివాసరావు, లగడపాటి బాబి, కొత్తపల్లి బ్రహ్మం, బోడెంపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపు జనసేన బాధ్యత

## ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, బండి రామకృష్ణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించటం జనసేన పార్టీలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నియోజకవర్గంలోని ఆరు మండలాల జనసేన పార్టీ నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కోసం సీటు త్యాగం చేసిన రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ మచిలీపట్టణం నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ ఎన్నికల పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు బండి రామకృష్ణ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు అవనిగడ్డ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, జనసేన జిల్లా నాయకులు నెరుసు కృష్ణాంజనేయులు, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి గాజుల శంకరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, చెన్నగిరి సత్యనారాయణ, బాదర్ల లోలాక్షు నాయుడు, గుడివాక శివరావు, కోడూరు, మోపిదేవి మండలాల పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, పూషడపు రత్నగోపాల్, ఎంపీటీసీ బొప్పన భాను, సిద్దినేని కుమార్ రాజా, సర్పంచులు మండలి ఉదయ భాస్కర్, అరజా సంధ్యారాణి, కనగాల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆలపాటి గెలుపునకు సహకరించండి

### ఎన్నారైలకు ఎమ్మెల్యే కుమార్ రాజా విజ్ఞప్తి

**పామర్రు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన జరుగునున్న కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని పామర్రు శాసన సభ్యుడు వర్ లకుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ప్రవాస భారతీయులు తమ కూటమీ అభ్యర్థుల గెలుపునకు చేసిన కృషి మరువలేనదని పేర్కొన్నారు. అదేవిధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి ఎన్నికల్లో కూడా కృషిచేసి రాజేంద్రప్రసాద్ గెలుపుకు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఆయన సతీమణి విశ్రమలను అక్కడి తెలుగుదేశం నాయకులు ఘనంగా సత్కరించారు.

## ఆలపాటి గెలుపును కాంక్షిస్తూ ప్రచారం



**పమిడిముక్కల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:** కృష్ణ గుంటూరు జిల్లా పట్టభద్రుల శాసనమండలి ఎన్డీఏ కూటమి అభ్యర్థి గా తెలుగుదేశం పార్టీకి చెందిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారని, ఆయనను గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు పమిడిముక్కల మండలంలో విస్తృతంగా ప్రచార నిర్వహించారు. మండల పరిధిలోని మేడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పమిడిముక్కల లోని జీసస్ పబ్లిక్ స్కూల్ లో కూడా ఉపాధ్యాయులను కలిసి తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోదరులు వర్ల చాణిక్య, వర్ల చైతన్య, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రమణ్యం, పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, ఆముదాలపల్లి గోపాలకృష్ణ, చాట్ల రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జలాధివాసం, శ్రీచక్ర నవావరణార్చన



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ చలాచలబోధోపదేశ మందిర ప్రాంగణంలో శ్రీ కమలాత్మికా సహిత అచలేశ్వర ప్రతిష్టామహోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉదయం మండప పూజలు, మూలమంత్ర జపములు అనుష్టానములు, వేదపారాయణం, జలాధివాసం, ఊరేగింపు, శ్రీచక్ర నవావరణార్చన, సాయంత్రం మూలమంత్ర జపములు, హోమము, పంచసూక్త హవనము, బలిహరణి, ఆజ్యపూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేద స్వస్తి కార్యక్రమాలు విద్యాసాగర్ గురూజీ పర్యవేక్షణలో డా.వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని, కేదార శర్మలచే జరిగాయి. ఆలయ ట్రస్టీ మేకా బంగారుబాబు, వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపతలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మేనేజింగ్ ట్రస్టీ చాపరాల గాంధీ ప్రసాద్ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.



## ఆలపాటిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**కంచికచర్ల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజాని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. స్థానిక మిక్ కళాశాల ఎన్టీఆర్ కాలేజ్,కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో పలు శాఖల అధికారులను కలసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్) ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిశీలకులు గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వర్ రావు కూటమి నేతలతో కలిసి సౌమ్య ఓటును అభ్యర్థించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరుగుతూ పట్టభద్రులను నేరుగా కలుస్తూ ఆలపాటి రాజా తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకెపై వేసి గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఓటు నమోదు చేయించటం ఎంత ముఖ్యమో, ఆ ఓటర్ పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసే విధంగా కూడా చూడటం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు వ్యత్యాసం వుంటుందన్నారు. ఓటర్లకు తొలి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ఇంటింటా ప్రచారం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** గుంటూరు -కృష్ణాజిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలో మణిమేశ్వరం గ్రామంలో ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటికి కరపత్రాలు పంచి జోరుగా ప్రచారం చేశారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్థానం వద్ద ఒకటి అంకె వేసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతోగెలిపించాలని పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో బంటుమిల్లి డీసీ చైర్మన్ బొర్రా కాశి విశ్వేశ్వరరావు, కోనపురెడ్డి వీరబాబు, ఎస్సీ నాయకులు ఆకునూరి రత్నకుమార్, భూపతి రమేష్, డిటిడిపి నాని, చక్రి, నజీర్, మోహన్ రావు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రుల శాసనమండలికూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డలోని గ్రామ సచివాలయాల వద్ద ఉద్యోగులను కూటమి నాయకులు కలిసి ఓట్లు అభ్యర్థించారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజేంద్ర ప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, జనసేన వీర మహిళ బచ్చు కృష్ణకుమారి, బచ్చు రఘునాద్, ఘంటసాల రాజమోహన్రావు, సోబుల ఏడుకొండలు, దాసినేని శ్రీనివాసరావు, అన్నపురెడ్డి రాందాస్, మునగాల బాల, నలుకుర్తి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెనమలూరు జనసేన శ్రేణులతో రామకృష్ణ సమావేశం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పెనమలూరు నియోజవర్గ జనసైనికుల విస్తృతస్థాయి సమావేశం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పట్టణ మండల వివిధ స్థాయిల నాయకుల సమక్షంలో జరిగింది. ఈసమావేశంలో బండి రామకృష్ణ మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గం లో 16,800 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని ప్రతి ఓటు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు నమోదు అయ్యేలా జనసేన పార్టీ శ్రేణులు బిజెపి, టిడిపి శ్రేణులను సమన్వయ పరుచుకుని పట్టభద్రుల కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని జనసేన పార్టీ శ్రేణులకు పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. పార్లమెంట్ పట్టభద్రుల ఎన్నికల సమన్వయకర్తగా నా సహకారం అన్నివేళలా ఉంటుందని జన శ్రేణులకు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ హోదాలోఉన్న రాష్ట్ర, జిల్లా, మండల,నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవాలపై సమీక్ష



**నందిగామ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నాలుగు రోజులు పాటు జరిగే తిరణాల మహోత్సవాలు విజయవంతం చేయాలని తాసిల్దార్ నూతక్కి సురేష్ బాబు పేర్కొన్నారు, మంగళవారం కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయంలో తిరణాలపై పలు శాఖల అధికారులు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, అన్ని శాఖల అధికారులు గ్రామాల నాయకులు సమన్వయంతో సంగమేశ్వర స్వామి తిరణాల్లో మహోత్సవాలు విజయవంతం గా కొనసాగేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాట్లపై మాట్లాడారు. తిరణాలకు తెలుగు ఉభయ రాష్ట్రాల లోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండగా భోజనాలు, మంచినీటి, వైరా సంగమం వద్ద ఘాట్లు జల్లు తొట్టి స్నానాలు,దుస్తులు మార్చుకునేందుకు వసతులతో పాటు వైరా ఏటి పరిసరాలు రెడ్ లైట్లు ఏర్పాటు.. ఆలయ పరిసరాల్లో దుమ్ములేక్కవ్వకుండగా నీటితో తడపటం. పలు అంశాలపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు, తిరణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాహనాల పార్కింగ్, స్వామివారి క్యూలైన్ల వద్ద బందోబస్తు పలాంశాలపై సిఐ వైవి లచ్చు నాయుడు పలు సూచనలు చేశారు. తిరణాలలో మద్యం మాంసం అమ్మకుండగా ఆయా శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచి గాదెల వెంకట రామారావు అధికారులను కోరారు,వచ్చిన భక్తులకు ప్రత్యేక అన్నదానం మజ్జిగ మంచినీరు కౌంటర్లు ఏర్పాటు చేస్తూ పలు స్వచ్ఛంద సంస్థలు సేవలందిస్తున్నాయని ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి తెలిపారు. గ్రామ సర్పంచ్ గాదెల వెంకట రామారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కోడు అమల్లో ఉన్నదని ప్రతి ఒక్కరూ సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా తిరణాలు విజయవంతం చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని తహసిల్దార్ సురేష్ బాబు, ఎస్ హెచ్ ఓ లచ్చు నాయుడు తెలిపారు, ఈ సమావేశంలో తొర్రగుడుపాడుసర్పంచ్ చెరుకూరు హైమారావ్, ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి జీవనజ్యోతి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు పలు శాఖల అధికారులు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడండి : డీఎస్పీ ధీరజ్ వినీల్




**పమిడిముక్కల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీలలో భాగంగా పమిడిముక్కల పోలీస్ స్టేషన్ ను గుడివాడ డి.ఎస్.పి వి. ధీరజ్ వినీల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ లోని రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరి శీలించి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదు దారులతో తమ సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో నేరనియంత్రణ, స్వల్ప వివాదాల కారణంగా జరిగే ఘర్షణలను, మతపరంగా జరిగే ఘర్షణల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలను అదుపులో ఉంచాలని ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే ప్రజలందరికీ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించి వారిని చైతన్యపరచాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు, ఇతర ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా మెలగాలని, సిబ్బందిపై ఎటువంటి ఆరోపణలు రాకుండా చూసుకోవాలని కోరారు. ఫిర్యాదుదారులు స్టేషన్ కు ఫిర్యాదు చేసిన వెంటనే ఆయా ఫిర్యాదులపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో రాజకీయ, మతపరమైన ఘర్షణలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించి వాటిని సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కోర్టు ట్రయల్ లో ఉన్న కేసుల విషయంలో కూడా తగు జాగ్రత్తలు వహించి నిందితులకు తగు శిక్షలు పడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల సిఐ వి.చిట్టిబాబు, ఎస్ఐ బి. శ్రీను పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య కోసం కౌన్సిలర్స్ నియామకం ఒక శుభపరిణామం

### జల్లా తిరుపతి రావు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థుల కెరియర్,మానసిక ఆరోగ్య సమస్యల కొరకై కౌన్సిలర్స్ నియామకం చేయటం శుభ పరిణామం అని విద్యావేత్త, సైకాలజిస్ట్, న్యాయవాది, ఇంపాక్ట్ క్లబ్ అఫ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ జల్లా. తిరుపతి రావు అన్నారు. ఆధునిక సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడి, డిప్రెషన్, మానసిక ఆందోళనలు, పరీక్షా భయం వంటి సమస్యలు ప్రతి కుటుంబాన్ని, విద్యావ్యవస్థను తాకుతున్నాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినూత్నంగా స్కూల్ విద్యార్థులకు కెరియర్, మానసిక ఆరోగ్య కౌన్సిలర్స్ నియామకం చర్యను చేపట్టడం శ్లాఘనీయము అని అన్నారు ముఖ్యంగా విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్వచించుకోలేకపోవడం, సరైన కెరియర్ ఎంపికలో అయోమయానికి లోనవడం వల్ల వారికి ఒత్తిడి పెరుగుతోంది. పరీక్షల ప్రణాళికలు సరిగా చేసుకోకపోవడం, విజయసూత్రాలను అనుసరించకపోవడం వల్ల ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారని అని అన్నారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం, తల్లిదండ్రుల అంచనాలు, పోటీ ప్రపంచం వంటివి మానసిక ఒత్తిడిని మరింతగా పెంచుతున్నాయి అని తెలిపారు. ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం మానసిక ఆరోగ్య కౌన్సిలర్స్ ను నియమించడం ఎంతో వినూత్న నిర్ణయం. ఈ కౌన్సిలర్స్ విద్యార్థులకు విజయ సూత్రాలు, లైఫ్ స్కిల్స్, క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు అని తెలిపారు. పరీక్షల ప్రణాళికలు తయారు చేయడం, ఒత్తిడి నిర్వహణ పద్ధతులు, సానుకూల ఆలోచన విధానాలు వంటి అంశాలలో మార్గదర్శకత్వం ఇస్తారు అని ముఖ్యంగా, కెరియర్ కౌన్సిలర్స్ ద్వారా విద్యార్థులు తమ ఆసక్తులను, సామర్థ్యాలను గుర్తించుకొని సరైన కెరియర్ దిశగా అడుగులు వేయగలుగుతారు. పరీక్షా భయాన్ని అధిగమించి, స్వీయవిశ్లేషణను పెంపొందించుకోవచ్చు అని అంతేకాకుండా, లైఫ్ స్కిల్స్ ద్వారా సమస్యలను పరిష్కరించుకునే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలుగుతారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక ఆరోగ్యానికి ఈ కౌన్సిలింగ్ సేవలు ఎంతో మేలు చేస్తాయి. ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని విద్యార్థులు పొందగలుగుతారు. అలాగే, సాంఘిక అనుసంధానత, సంబంధాల నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ వంటి అంశాలలో కౌన్సిలింగ్ ఉపయోగపడుతుంది.

విద్యార్థుల ఆత్మ హత్యలను నివారించటానికి ఎంతో సహరిస్తుంది అని అన్నారు. ఇలాంటి సమగ్ర చర్యలు విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, వారి భవిష్యత్తును నిర్మాణాత్మకంగా మలచడానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. 20 సంవత్సరాల అనుభవం కలిగి విద్యార్థుల వినూత్న దొరణలను గమనించే అధ్యాపకుడిగా, సైకోలజిస్ట్ గా నా విశ్లేషణ ప్రకారం, ఈ చర్య విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులను తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తుందని అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక నూతన మార్గదర్శకం. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని, కెరియర్ విజయాన్ని ఒకే సమీకరణంలో చూడటమే కాకుండా, వారిని సమగ్ర వ్యక్తిత్వాలతో తీర్చిదిద్దడానికి కీలక పునాదిని వేస్తోంది. ఇది ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శవంతమైన చర్యగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు అని తెలిపారు.

## ఆకట్టుకున్న కిసాన్ మేళా స్టాల్స్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్ర మైన ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళ కు విచ్చేసిన జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ డీకే బాలాజీ కేవీకే తరపున గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి కృష్ణవేణి ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన పరిశీలించి వివరాలు తెలుసు కున్నారు... ఈ స్టాల్ ఈ కిసాన్ మేళాలో ప్రత్యేకంగా నిలిచింది.

## చిన్నారి వైద్యానికి మైత్రీ చేయూత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఒక చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. వివరాల్లోకి వెళితే బందరు పట్టణం ఈడేపల్లి ప్రాంతానికి చెందిన సయ్యద్ అఫ్రీన్ అనే బాలికకు గొంతుకు సంబంధించిన వ్యాధి రావడంతో డాక్టర్ కు చూపించగా వెంటనే సర్జరీ చేయాలని లేకపోతే శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. అసలే పేద కుటుంబం,తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా ప్రస్తుతం చిన్నారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆటోను కూడా తాకట్టు పెట్టి ఆపరేషన్ చేయించడం జరిగింది. ఈ పరిస్థితి లో సాయం కోసం మైత్రి ఫౌండేషన్‌ను సంప్రదించగా సభ్యులు వెంటనే స్పందించి దాతల సహకారంతో ఆ చిన్నారి కుటుంబానికి ఈరోజు గౌరవ సభ్యులు పొలగాని అశోక్ చేతుల మీదుగా 35,000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి తల్లితండ్రులు, స్థానికులు మైత్రీ ఫౌండేషన్ బృందానికి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కే వేణు కుమార్,కార్యదర్శి డి రాధాకృష్ణ,కోశాధికారి కనకరాజు సభ్యులు వక్కంటి రమాదేవి,అబ్దుల్ మొబిన్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా లైవ్ సర్టిఫికెట్లు అందజేయాలి



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** పట్టణంలోని ధరణికోట పెన్షన్స్ భవనమునందు,జరిగినటువంటి అత్యవసర సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల లైఫ్ సర్టిఫికెట్ గురించి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్ అయినటువంటి ఉద్యోగస్తులు, సర్వీస్ పెన్షనర్స్.. ఫ్యామిలీ పెన్షనర్స్, అందరూ కూడా లైఫ్ సర్టిఫికేట్ అందజేయటానికి,ఈ నెల ఫిబ్రవరి 28, వ తారీకు చివరి తేదీగా గుర్తించి.. ఎవరైనా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయకపోయి ఉన్నట్లయితే వెంటనే, మన రిటైర్డ్ ఉద్యోగ సంఘ భవనంలో గాని ఎస్టీఓ ఆఫీస్‌లో గాని, లైవ్ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయవల సిందిగా కోరారు. లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయకపోతే మీయొక్క పెన్షన్ ఆగిపోతుంది, అని గుర్తించి తప్పక లైఫ్ సర్టిఫికేట్ ఈనెల 28వ తారీకు లోపు అందజేయవలసిందిగా కోరుతున్నాము.. ఈ సమావేశంలో బి.సత్య నారాయణ, జీవరత్నం, పకీర్ మొహమ్మద్, వెంకటేశ్వరరావు, దశరథ, ప్రకాశరావు, జానయ్య,భాస్కర్, పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన ఇంటిని పరిశీలించిన టీడీపీ నాయకులు పరుచూరి బోస్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** సోమవారం తెల్లవారుజాము అగ్ని ప్రమాదానికి గురైన ప్రధానోపాధ్యాయులు కొమ్ముకూరి సాల్మన్ రాజ్ ఇంటిని టిడిపి నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టం ఎవరు పూడ్చ లేనిదని ఆవేదన చెందారు. ఇంటికి నిప్పు అంటించిన దుండగులను త్వరగా పట్టుకొని చర్యలు తీసుకోవాలని మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతోపాటు తాడేపల్లి మాజీ సర్పంచ్ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి : ఇంచార్జ్ ఏవో నూరున్నీసా



**పెడన మేజర్ న్యూస్ :** ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వాలని నిర్ణయించింది.విశిష్ట సంఖ్యకు అర్హులైన రైతులను గుర్తించి,ప్రభుత్వ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు భూ ఆధార్ అవసరమని పేర్కొంది.ప్రభుత్వ సూచనలతో పెడన పట్టణ, రూరల్ ప్రాంతాలలో ఈ ప్రక్రియ మొదలు పెట్టారని పెడన ఇంచార్జ్ వ్యవసాయ అధికారి నూరున్నీసా తెలిపారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సంబంధించిన విశిష్ట సంఖ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా రైతులతో ఆమె మాట్లాడారు. రైతు సేవ కేంద్రాల్లో రైతులు తమ పేరును నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ రైతులందరికీ తొలుత 14 అంకెలతో ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వనున్నామని, తరువాత భూ ఆధార్ పేరుతో కార్డులను జారీ చేయనున్నామని ఆమె తెలిపారు. విశిష్ట సంఖ్య పొందేందుకు ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకుని రైతు సేవా కేంద్రాలకు వెళ్లాలని ఆమె సూచించారు. ఇందుకోసం రూపొందించిన పోర్టల్ లో రైతుల వివరాలను నమోదు చేసి రైతు ఫోన్ నెంబర్ కు వచ్చిన ఓటీపీ సిబ్బందికి చెప్తే వారు 14 అంకెల విశిష్ట సంఖ్యను చెప్తారని ఆమె తెలిపారు. ఈ విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని ఆమె రైతులకు తెలియజేశారు. విశిష్ట సంఖ్య సహాయంతో అర్హులైన రైతుల గుర్తింపు,వారికి వర్తించనున్న సబ్సిడీలు, పంటలు భీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుందన్నారు.పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ,పంట రుణాలు, పంటల భీమా, రాయితీపై సూక్ష్మ పథకాలు, సూక్ష్మ సేద్యం పై రాయితీ వంటి పథకాలను నేరుగా పొందేందుకు అవకాశం ఉందని వివరించారు.వీటితోపాటు నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి దోహదపడుతుందని ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ పై బల్క్ వేస్ట్ జనరేటర్స్‌తో సమావేశం




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలు ఎక్కువగా వచ్చే ప్రదేశాలైన రైతు బజార్, మార్కెట్, హాస్పిటల్స్, హోటల్స్ మానేజర్లతో మంగళవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్ధాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని అవి భూమిలో కలిసిపోవడానికి 200 సంవత్సరాలకు పైగా సమయం పడుతుందని. పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని మార్కెట్ ప్రదేశాలలో రైతు బజార్లలో హాస్పిటల్లో ఎక్కడాను సింగిల్ యూస్ ప్లాస్టిక్ను నిషేధించాలని దానికి బదులుగా పర్యావరణహితమైన వస్తువులను వాడేందుకు ప్రజలను చైతన్య పరచాలని. ఈ నెల ఆఖరు లోగా ప్రజలందరికీ వాటి గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చ్ 1, 2025 నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక రైడ్లు నిర్వహిస్తారని, ఎవరైనా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడినచో అమ్మినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని భారీ జరిమానా విధిస్తారని, అమ్మేవారి ట్రేడ్ లైసెన్స్ లు క్యాన్సిల్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థలో గల రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్లు, మార్కెట్ మేనేజర్లు, హాస్పిటల్ మేనేజర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో అందరూ పాల్గొనండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలందరినీ పాల్గొనమని పిలుపునిచ్చారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం సాయంత్రం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విజయవాడ నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమమైన స్థానాలు వచ్చాయని, దీనికి కారణమైన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈసారి జరిగే స్వచ్ఛ సర్వేక్షన్లో కూడా పాల్గొని విజయవాడ ను ఉత్తమమైన స్థానంలో నిలపాలని ప్రజలను కోరారు. ఈసారి నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడబాక్ ను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి, ఫోన్ నెంబర్, ఓటీపీ నమోదు చేసి, సర్వేలో ఉన్న పది ప్రశ్నలకు తమ అభిప్రాయాన్ని తెలియపరచి సర్వేని పూర్తి చేయవలసిందిగా ప్రజలను విన్నవించారు.

# అంగన్వాడీలకు శిక్షణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బాల్య సంరక్షణ విద్యపై అంగనవాడి టీచర్లకు 120 రోజులు సర్టిఫికెట్స్ కోర్సును పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 55607 మంది అంగన్వాడీ టీచర్లకు ఈ శిక్షను అందించనున్నారు. అందులో భాగంగా ప్రథమ్ సంస్థ ద్వారా ఆరు రోజుల శిక్షణను ప్రారంభించారు. మంగళవారం ఎంఈఓ శివ శంకర్ రావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిల్లల్లో సమగ్ర శిశువు అభివృద్ధికి అంగన్వాడీ టీచర్లు సమర్థవంతంగా కృషి చేయాలని కోరారు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు అంగన్వాడీ టీచర్లకు జరిగే 120 రోజుల జన జ్యోతి సర్టిఫికెట్స్ కోర్సు ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు అంగన్వాడీలో ఆటల ఆధారిత అభ్యాసన మాడుల్స్ లోని ఈ సి సి ఈ, జాతీయ విద్యా విధానాలు గురించి వివరిస్తూ పిల్లల్లో ప్రారంభ సంవత్సరాలలో మెదడు అభివృద్ధి, అభ్యాసన సమగ్ర అభివృద్ధి పిల్లలకు అనుకూలమైన ఆసక్తిని కలిగించే అభ్యాసన సామాగ్రి రూపకల్పన పాఠశాల సమసిద్ధతలను వివరించారు చిన్నారులకు 8 సంవత్సరాలు వచ్చేవరకు వారి సంరక్షణ విద్య అంటే సంతోషకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం లో వారికి అందించాలని సూచించారు సానుకూలంగా ఉత్తేజపరిచే అభ్యాసన అనుభవాలను అందించడం అన్నారు పిల్లల్లో శారీరిక అభివృద్ధి నైతిక అభివృద్ధి మేధాభివృద్ధి భాష అక్షరాస్యత సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి పాఠ్యప్రణాళిక పెంపుదల ఆవశ్య అన్నారు. ఎన్ ఈ పి నిపున్ భారత్ ఎన్ సి ఈ ఎస్ వంటి వారికి వివరిస్తూ ఈ సి సి ఈ పై దృష్టి సారించాలన్నారు. అవనిగడ్డ సిడిపిఓ పి శేషు కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ రత్నమాల, ఆర్పీలుగా వి రమేష్ బాబు, పి హరిచంద్ర ప్రసాద్, ఆర్ విమల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి తల్లి బిడ్డని కాపాడినా ఆర్కే వారియర్స్




**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన జానకి అనే మహిళ శాస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం అవడంతో ఆర్కే వారియర్స్ ని సంప్రదించగా వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవత్వం చాటినట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కే) అన్నారు. రక్తదానం చేయండి. ప్రాణదాతలు కండి అనే ఆలోచనతో పట్టణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరుగుతుందన్నారు. జానకి అనే నిండు గర్భిణీ శాస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం అవడంతో మా సభ్యులు విశేశ్వరరావు స్పందించి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. చాలామంది రక్తదానం ఇవ్వాలంటే లేని పోనీ అపోహలు పెట్టుకొని రక్తదానం చేయడానికి భయపడుతున్నరన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడంతో కొత్త రక్తం ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారన్నారు. మనకి?? తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మణిస్తారని, యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో గాదె చరణ్, శివా, శ్యాం బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కళాశాల విద్యార్థిని మృతి





**పమిడిముక్కల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో కళాశాల విద్యార్థిని మృతి చెందిన సంఘటన మంగళవారం పమిడిముక్కల మండలం తాడంకి గ్రామం వద్ద జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాల ప్రకారం తాడిగడపలోని కృష్ణవేణి కళాశాలలో బీసీఏ చివరి సంవత్సరం చదువుతున్న నర్రా లక్ష్మీ ప్రసన్న (20 )కోటి మృతి చెందింది. ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలం రెడ్డి కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్న తమ గ్రామానికి చెందిన మల్లిశెట్టి అంబిక వీరబ్రహ్మేంద్ర గుప్తాతో కలిసి ద్విచక్ర వాహనంపై తాడిగడప నుండి మచిలీపట్నం వెళ్తోంది. తాడంకి వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లక్ష్మీ ప్రసన్న అక్కడికక్కడే మృతిచెందగా వీరబ్రహ్మేంద్ర గుప్తాకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పమిడిముక్కల ఎస్సై బి.శ్రీను సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన లక్ష్మీప్రసన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పట్టణంలో ముమ్మురంగా తనిఖీలు

### పెండింగ్ చలానాలు తప్పక చెల్లించాలి : సిఐ వైవిఆర్ నాయుడు



**నందిగామ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:** పట్టణంలో గాంధీ సెంటర్‌లో మంగళవారం నాడు వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేపట్టడం జరిగిందని నందిగామ సిఐ వైవిఆర్ నాయుడు తెలిపారు. ఎస్ఐ అభిమన్యు లతో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక వాహనానికి పెండింగ్ చలానా లు చెల్లించాలని హెల్మెట్ ధరించాలని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని వాహన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.



# ఆలపాటికి రాజాకు అండగా పట్టభద్రులు





## కనకదుర్గనగర్, కరెన్సీ నగర్లలో గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** తాము ఎక్కడికెళ్లి ఎన్నికలు ప్రచారం నిర్వహించిన పట్టభద్రులంతా కూడా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని, ఆలపాటి రాజా విజయం తథ్యమని మెజారిటీ పెంచేందుకు పట్టభద్రులు ఆలపాటికి అండగా ఉండాలన్నారు. మంగళవారం ఉదయం 3వ డివిజన్ పరిధిలోని కనకదుర్గ నగర్ పార్కు, కరెన్సీ నగర్ పార్కులలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ గద్దె క్రాంతి కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేరు పక్కన ఒకటి అంకె ను వేసి అఖండ మెజార్టీ చేకూర్చాలన్నారు. ఈ సందర్భంగా స్థానికలతో కొంత సమయంలో పిచ్చాపాటిగా మాట్లాడి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నారా లోకేష్ నాయకత్వంలో మెగా డీఎస్సీ నిర్వహణ ఉంటుందని, దానితోపాటు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబునాయుడు విజన్‌తో ఈ రాష్ట్రానికి ఐదు లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకురావడంతో పాటు నాలుగు లక్షల 70 వేల ఉద్యోగల కల్పనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపిస్తే ప్రభుత్వం తరఫున ప్రతినిధిగా పనిచేస్తూ ఈ ప్రాంతంలో ఉన్న యువతి యువకులకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముఖ్య భూమిక పోషించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడి బాబురావు, గద్దె రమేష్, కృష్ణ ప్రసాద్, గుత్తికొండ కృష్ణ మోహన్, బండి సాయి కోమలి, నాగబాబు, కొత్తపల్లి హరీష్ బాబు, దండమూడి సన్నిధి, షేక్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిసిన 'పంచాయతీ ఛాంపియన్స్'




**నందిగామ, మేజర్ న్యూస్ :** ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన "వికసిత్ పంచాయత్" భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ వీరులపాడు మండలం నుంచి పంచాయతీ ఛాంపియన్స్‌గా శిక్షణ పొందిన 8 మంది మంగళవారంనందిగామ శాసనసభ్యురాలు విప్ తంగిరాల సౌమ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో మనందరినీ భాగస్వాములు చేయ డం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే మీరు నేర్చుకున్న విషయాలను గ్రామస్థాయిలో తీసుకెళ్లి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా వారు చెప్పినట్లు ప్రతి ఒక్క కుటుంబం నుంచి ఒక ఎంట్ర ప్రైనర్‌గా గ్రామ ప్రజలను తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎనిమిది పంచాయితీ ఛాంపియన్స్ వీరులపాడు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివా సరావు పాటు మండల నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ జీవీ నరసింహారావు, నందిగామ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్కపుడి వర కుమార్, పంచాయతీ ఛాంపియన్స్ గా శిక్షణ పూర్తి చేసుకున్న కేవీ నరసింహారావు, కట్ట సునీల్ ,యర్రంరెడ్డి ప్రదీప్ కుమార్, సింగి సురేష్ కుమార్, కొప్పుల రాము, జె సత్యనారాయణ, అవులదొడ్డి హనుమంతరావు, కె శ్రీనివాసరావు,మంచికంటి గోపి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మంగళవారం కలెక్టరేట్ లోని చాంబర్‌లో మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. గుజరాత్ సర్కిల్‌లోని వడోదర డివిజన్ ఎస్పీగా పనిచేస్తూ మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్‌గా బదిలీపై బి. శ్రీనివాసరావు వచ్చారు.

## ఎంపీ ఆదేశాలపై ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్‌పై అవగాహన సదస్సు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త సాధన కోసం, ప్రజలందరితో పాటు ఎన్డీయే కూటమి కోసం అహర్నిశలు పని చేస్తున్న కార్యకర్తలు ఎమ్.ఎస్.ఎమ్. ఈ లోన్స్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్‌గా మారి ఆర్థికంగా బలోపేతం కావటమే లక్ష్యంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కృషి చేస్తున్నారని ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్ ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ సంకే విశ్వనాథం అన్నారు. పశ్చిమనియోజకవర్గంలోని 53వ డివిజన్ పంజా సెంటర్ దగ్గర గణపతి రోడ్ లో గల ఖిద్మత్ ఘర్ కార్యాలయం లో మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాలపై ఎమ్.ఎస్.ఎస్.ఈ లోన్స్ పై ప్రజల్లో మరింతగా అవగాహన పెంచి వినియోగించుకునేందుకు టిడిపి పార్టీ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్ ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ సంకే విశ్వనాథం మాట్లాడుతూ ఎంపి కేశినేని శివనాథ్ ఆదేశాలపై ప్రజలందరూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రతి డివిజన్ లో ఇలాంటి విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్ కి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో వివరించి చెప్పటంతో పాటు, ప్రజలు పారిశ్రామికవేత్తలుగా మారటానికి బ్యాంక్‌ల లోన్స్ విషయంలో పూర్తి సహాయ సహకారాలు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రావూరి సత్యనారాయణ, డివిజన్ కార్యదర్శి మధు, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాల మాధవ, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, టిడిపి నాయకులు ఇమ్రాన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల స్వయంప్రతిపత్తి ప్రాముఖ్యతపై ఐటీసీఎక్స్ 2025 సదస్సులో కె. అన్నామలై ప్రసంగం

**విజయవాడ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ దేవాలయాల సమావేశం, ఎక్స్‌పో (ఐటీసీఎక్స్) 2025 యొక్క రెండవ రోజు తమిళనాడు బీజేపీ చీఫ్ కె. అన్నామలై ఆలయ ఆర్థిక వ్యవస్థ, స్వయంప్రతిపత్తి గురించి మాట్లాడటానికి వేదికపైకి రావడంతో చాలా ఉద్వేగభరితంగా సభ ప్రారంభమైంది. తన ప్రసంగంలో, హిందూ రెలిజియస్, చారిటబుల్ ఎండోమెంట్స్ యాక్ట్స్ వంటి పాలక సంస్థలను రద్దు చేస్తూ, భారతదేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించాల్సిన అవసరాన్ని, పెద్ద, స్వయంప్రతిపత్తి కలిగిన దేవాలయాల ఆర్థిక వ్యవస్థను అనుకరించాల్సిన అవసరాన్ని ఆయన వెల్లడించారు. దేవాలయాలు ధర్మ కేంద్రాలుగా మాత్రమే కాకుండా, ఉన్నత వర్గాలకు, వెనుకబడిన వర్గాలకు మధ్య వారధిగా కూడా ఉన్నాయని ఆయన అన్నారు. భారతదేశాన్ని దేవాలయాలు ఏకం చేస్తున్నాయని, సనాతన ధర్మ పరిరక్షణకు అవసరమైన ఆధ్యాత్మిక సౌభ్రాతృత్వాన్ని పునరుజ్జీవింపజేస్తున్నాయని అన్నామలై చెప్పారు

## 19 నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

### డీఈవో యూవీ సుబ్బారావు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 19వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు (టీసీసీ-2025) పరీక్షలు జరగనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా డీఈవో యూవీ సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ కొత్తపేటలోని ఎస్‌కేపీవీవీ హైస్కూల్ కేంద్రంలో ఉదయం 10 గం. నుంచి 12.30 గం. వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. డ్రాయింగ్, హ్యాండ్‌లూమ్ వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ విభాగాల్లో లోయర్, హయ్యర్ కేటగిరీల్లో పరీక్షలు జరుగుతాయని డీఈవో వివరించారు.

## ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం..

### ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నందిగామ పట్టణంలో పలు అధికారులు ఉపాధ్యాయులను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి ఓటును అభ్యర్థించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. ఈనెల 27వ తారీఖున ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి వేసి అఖండ మెజారిటీతో గెలిపించగలరని ఓటును అభ్యర్థించారు

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999